W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

7-10-2025



## స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ సిద్ధం కావాలి

స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యా.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

05




06

## భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ఆధునికరణ పనులు జాప్యం

కొత్తగూడెం(భద్రాచలం రోడ్)రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న ఆధునికరణ పనులు జాప్యం జరుగుతు న్నట్లుగా కనబడుతుంది. గత కొన్ని నెలలుగా అభివృద్ధి పనులు నత్త నడకన కొనసాగుతున్నడంవల్ల ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతుంది. అమృత్ భారత్ స్కీంలో భాగంగా సుమారుగా రూ. 25.41కోట్లతో రైల్వే స్టేషన్లో చేపడుతున్న వివిధ రకాల పనులు సరైన పద్ధతిలో ముందుకు సాగడం లేదని కొంతమంది ప్రయాణికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.



## దేశ వ్యవసాయ రంగంపై ట్రంప్ పెత్తనం

మన దేశ వ్యవసాయ రంగంపై అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ పెత్తనం వహిస్తున్నారని, దేశ ఆహార ఉత్పత్తులపై విదేశీ పెత్తనం చెలాయిస్తుంటే దేశ ప్రధాని మోడీ మాత్రం మౌనంగా ఉండి, రైతన్నకు నష్టపరిచే చట్టాలను తీసుకొస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ విమర్శించారు.



### పినపాకలో ఒకే వేదికపై కాంగ్రెస్ నేతలు

- స్థానిక సంస్థల ఎన్నికల దిశగా కదిలిన పార్టీ శ్రేణులు
- వర్గాల ముసుగులో ఐక్యత ప్రదర్శన
- పినపాక నియోజకవర్గంలో చర్చనీయాంశం
- మణుగూరు కాంగ్రెస్‌లో ఉత్సాహభరిత వాతావరణం

# కొత్త జోష్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ఉత్సాహం కొత్త ఊపందుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జోష్‌తో మునిగి పోయాయి. సోమవారం మణు గూరు పట్టణంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నేతల సమా వేశం జిల్లాలో కాంగ్రెస్‌కు పునరుత్థాన సంకేతాలు ఇచ్చిందని చెప్పాలి. మణుగూరులో నిర్వహించిన ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలందరూ ఒకే వేదికపై కనిపించడం పార్టీ వర్గాల మధ్య చల్లని గాలి వీచినట్టైంది.

మణుగూరు, మహా

### రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం

రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం కొలువు తీరిన ఆనతి కాలంలోనే కాంగ్రెస్‌లో వర్గాల గుసగుసలు ఎక్కువయ్యాయని, దీని ప్రభా వం స్థానిక సంస్థల ఎన్నికలపై ఉంటుం దని రాజకీయ విశ్లేషకులు భావించారు. కానీ మణుగూరు వేదికపై నేతల ఏకతా ప్రదర్శన పార్టీకి మళ్లీ జీవం పోసిందనే చెప్పాలి. ఇది స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకు లు తమ అభిప్రాయాలను మార్చుకొని వ్యాఖ్యాని స్తున్నారు.

02



04

## భావితరాలకు నాణ్యమైన విద్య

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఐకాన్ గా నిలువాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని తన చాంబర్‌నందు జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనుల పై సోమవారం టిజిఇడబ్ల్యూఐడిసి సిఇ షఫీమియాతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు.



07

## ఖమ్మంలో కమలదళం ఇదే

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ బలోపేతం, విస్తరణ లక్ష్యంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ప్రకటించారు. మొత్తం 20 మంది సభ్యులతో కూడిన ఈ బృందంలో యువతకు ప్రాధాన్యం ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసే క్రమంలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం, యువ నాయకత్వానికి ప్రాధాన్యం, అనుభవజ్ఞులకు బాధ్యతలు ఇచ్చేలా సమతుల్యత పాటించారు.



# కొత్త జోష్

## పినపాకలో ఒకే వేదికపై ముఖ్య నేతలు..!

- స్థానిక సంస్థల ఎన్నికల దిశగా కదిలిన పార్టీ శ్రేణులు..
- వర్గాల ముసుగులో ఐక్యత ప్రదర్శన..
- పినపాక నియోజకవర్గంలో చర్చనీయాంశం..
- మణుగూరు కాంగ్రెస్ లో ఉత్సాహభరిత వాతావరణం..

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ఉత్సాహం కొత్త ఊపందుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జోష్ తో మునిగిపోయాయి. సోమవారం మణుగూరు పట్టణంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నేతల సమావేశం జిల్లాలో కాంగ్రెస్ కు పునరుత్థాన సంకేతాలు ఇచ్చిందని చెప్పాలి. మణుగూరులో నిర్వహించిన ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలందరూ ఒకే వేదికపై కనిపించడం పార్టీ వర్గాల మధ్య చల్లని గాలి వీచినట్లైంది. ఇప్పటివరకు భిన్న వర్గాలుగా భావించిన నేతలు డిసిసిబి అధ్యక్షుడు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ చందా లింగయ్య దొరలు అందరూ ఒకే వేదికపై కూర్చోవడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. అంతేకాకుండా ఒకరినొకరు పలకరించు కుంటూ చేతులు కలపడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. అదే వేదికపై జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ పసుపులేటి వీరబాబు తదితర నేతల హాజరుతో సభకు ప్రత్యేక హంగు నెలకొంది. ఈ నేతలందరికీ తమ తమ ప్రాంతాల్లో బలమైన ఫాలోయింగ్ ఉండటంతో, వారి అనుచరులు పెద్ద ఎత్తున తరలి రావడంతో సభా వేదిక ప్రాంగణం కిటకిటలాడింది. సభ ప్రాంగణం నిండా జయహో కాంగ్రెస్ నినాదాలతో మార్మోగింది. వివిధ వర్గాలకు చెందిన నేతలు ఒకే వేదికపై ఉండటంతో, కాంగ్రెస్ లో వర్గాల యుగం ముగిసిందా..? అన్న చర్చ కూడా పార్టీ వర్గాల్లో మొదలైంది. పాయం–పొదెం–బ్రహ్మయ్య–చందా లింగయ్యలు జంటగా కలవడం కాంగ్రెస్ లో ఏకతా సంకేతం ఇస్తున్నట్లుగా సభా ప్రాంగణం మారిందని పర్యవేక్షకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ సమావేశంతో పినపాక నియోజకవర్గం మొత్తంలో పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం రగిలింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏడు మండలాల జడ్పీటీసీ, ఎంపీపీ పీఠాలపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలన్న జోష్ సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరిలో కనబడుతోంది.

### విశ్లేషకుల అభిప్రాయం

**రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం కొలువుతీరిన ఆనతి కాలంలోనే కాంగ్రెస్ లో వర్గాల గుసగుసలు ఎక్కువయ్యాయని, దీని ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావించారు. కానీ మణుగూరు వేదికపై నేతల ఏకతా ప్రదర్శన పార్టీకి మళ్లీ జీవం పోసిందనే చెప్పాలి. ఇది స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు తమ అభిప్రాయాలను మార్చుకొని వ్యాఖ్యానిస్తున్నారు.**

## స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన కలెక్టర్ అనుదీప్

**ఖమ్మం,మహా:** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రేసీ కాలేజ్, ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల, బారుగూడెం లోని మహ్మదీయ కళాశాలల నందు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి పరిశీలించారు.

## గాజా ప్రజలపై దాడులకు నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి




**టేకులపల్లి - మహా :** గాజా ప్రజలపై దాడులకు నిరసనగా ఇల్లందులో జరుగుతున్న ప్రదర్శన జయప్రదం చేయాలని పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాయకులు నోముల భానుచందర్ యువతను కోరారు మాట్లాడుతూ... పాలస్తీనా దేశం తమ ప్రజల స్వతంత్రంగా ఏర్పాటు చేసుకున్న పాలకులను ఇజ్రాయిల్ అమెరికా నమాజ్ ను ఉగ్రవాద సంస్థగా అభివర్ణిస్తున్నారని పాలస్తీర్ణ ప్రజల సర్వ భావం అధికారం చేసి శాంతి స్వరాజ్యాన్ని స్థాపించడం కోసం ఈ యుద్ధం అని ఇజ్రాయిల్ తీర్మానిస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కోడం రవి తోటకూరి సతీష్ సమ్మయ్య జార్జి రామ గవాస్కర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్విరామ సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు





**ఖమ్మం, మహా:** ప్రజలకు నిర్విరామంగా సేవలు అందిం చిన సిబ్బందికి జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారిణి, కలెక్టరేట్ సమావేశ మంది రంలో సెప్టెంబర్ నెలలో పదవీ విరమణ పొందిన సిబ్బంది కోసం సోమవారం ప్రజావాణి అనంతరం ఏర్పాటు చేసిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసి అభివృద్ధి శాఖ పరిధిలో సహాయ బీసి అభివృద్ధి అధికారిగా పని చేసిన ఎం. ఈదయ్య, వెటర్నరీ శాఖలో ఆఫీస్ సబార్డినేట్ జి. సావిత్రి పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ మాట్లాడుతూ పదవీ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని, మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు.

## స్మశాన వాటిక ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి



**జూలూరుపాడు, మహా:** స్మశాన వాటిక ఆక్రమణదారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మండల పరిధి కాకర్ల గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవాసులు స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పూర్వీకుల కాలం నుండి ఉపయోగిస్తున్న స్మశాన వాటిక స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకుని, అక్రమ మట్టి తోలకాలకు పాల్పడుతూ, దళితుల కడసారి మజిలీకి కనీసం ఆరడుగుల భూమి లేకుండా కనుమరుగు చేస్తున్నారని వాపోయారు. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి అనాదిగా ఎస్సీల స్మశాన వాటికకు ఉపయోగిస్తున్న స్థలాన్ని తమకే కేటాయించాలని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిరియాల ముత్యం, మిరియాల జార్జి, సుదర్శనం, కొండయ్య, ముత్తయ్య, సున్నం కృపానందం, దేవకుమార్, వెంకన్న, సాంబశివరావు, కిషోర్, నవీన్, ప్రవీణ్, గోపయ్య, ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ కార్యదర్శులు బదిలీలు



**నేలకొండపల్లి, మహా:** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యదర్శులు బదీలీలు జరిగాయి. మండలం లోని పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యదర్శి వరగాని జగదీష్ ను బోదులబండ సొసైటీ కార్యదర్శి గా బదిలీ చేశారు. అదే విధంగా బొదులబండ సొసైటీ కార్యదర్శిగా ఉన్న అయినంపూడి నాగేశ్వరరావు ను పైనంపల్లి సొసైటీ కి బదిలీ చేశారు. రాజేశ్వరపురం కార్యదర్శి వీరబాబు ను మోటాపురం సొసైటీకి, రాజేశ్వరపురం సొసైటీ కార్యదర్శి గా రంగా ను బదిలీ చేశారు. నాచేపల్లి సొసైటీ కార్యదర్శి గా వెంకటరత్నం ను నియమించారు. సోమవారం బదీలైన వారు ఆయా సొసైటీలలో బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు పైనంపల్లి సొసైటీ చైర్మన్ నాగుబండి "శ్రీనివాసరావు ఇరువురు కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. సంఘం అభివృద్ధికి వారు చేసిన సేవలను ప్రశంసించారు. సొసైటీ పాలకవర్గ ప్రతినిధులు మరియు రైతు ప్రతినిధులు వేనేపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# పెనాల్టీలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్

## ఎస్ఓ టు జిఎంకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వినతి..



**మణుగూరు, మహా:** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు విధిస్తున్న అపరాధ రుసుము (షార్ట్‌ఫాల్ పెనాల్టీ)పై స్పష్టత ఇవ్వాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు సోమవారం మణుగూరు ఏరియా ఎస్ఓ టు జీఎం బి శ్రీనివాసాచారి, కొండాపురం సిఎస్‌పీ డీజీఎం వి మదన్‌నాయక్‌లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌డి నాసర్ పాషా మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ కార్మికులు అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితుల్లో విధులకు గైర్హాజరు అయినా కూడా పెనాల్టీ విధించడం అన్యాయమున్నారు. గతంలో కార్మిక సంఘాల ఆందోళనల ఫలితంగా సింగరేణి యాజమాన్యం షార్ట్‌ఫాల్ పెనాల్టీ రద్దు చేసినప్పటికీ, మళ్లీ అదే పేరుతో రుసుములు వసూలు చేయడం సరైంది కాదన్నారు. పెనాల్టీ మొత్తాన్ని కాంట్రాక్టర్లకు చెల్లించకపోతే జీతం బ్యాంకు ఖాతాల్లో జమ చేయబోమని కొంతమంది కాంట్రాక్టర్లు ఒత్తిడి తెస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఎలాంటి పెనాల్టీ ఉండదు, ఉంటే చట్టపరంగా జీతంలో కోత వేసి మిగిలిన మొత్తాన్ని బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ అంశంపై సింగరేణి యాజమాన్యం వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పివైఎల్ ఏరియా నాయకులు సాధనపల్లి రవి, ఐఎఫ్‌టీయూ నాయకులు వెంకటేశ్వర్లు, కాంట్రాక్ట్ కార్మికులు లక్ష్మీనారాయణ, భద్రం, బి నగేష్, సాంబయ్య, లింగయ్య, వినోద్, జే కృష్ణ, జి కస్నా, సమ్మయ్య, వెంకటాచారి, తిరుపతి, వి కృష్ణ, శీను, ఎం నాగరాజు, ఎం ఎల్లయ్య, కె రామచారి, శివాజీ, సర్వేశ్వరరావు, సాయి కుమార్, రాణి, నాగేశ్వరమ్మ, నరసింహారావు, శివ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టుపై పడిన పిడుగు



**ముదిగొండ, మహా:** మండల పరిధిలోని వనంవారి కిష్టాపురంలోని సోమవారం అకస్మాత్తుగా వర్షం కురవడంతో హైస్కూల్లోని గిన్నెపండు చెట్టుపై భారీ శబ్దంతో పిడుగు పడి నిలువుగా చీలిన చెట్టు. దీంతో ఒక్కసారిగా హైస్కూల్లో ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులు భయాందోళన తో కేకలు వేశారు. అ సమయంలో హైస్కూల్లో ఉన్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు దీంతో గ్రామస్తులం దరూ ఊపిరి పీల్చుకున్నారు.





# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం,మహా:** ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు జిల్లా అధికారులు తమ వద్ద పెండింగ్ లేకుండా చూడాలని, దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఖమ్మం నగరం వినోబా నవోదయ కాలనీవాసులు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం భూదాన యజ్ఞ బోర్డు ఇచ్చిన స్థలంలో నివాసాలు ఏర్పరచుకున్న పేద ప్రజలకు విద్యుత్, మంచినీటి వసతి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగంకు రాస్తూ ప్రతిపాదనలను సమర్పించాలని కలెక్టర్ అన్నారు. మధిర మండలానికి చెందిన ఊటుకూరు రూతమ్మ, తమకు ప్రభుత్వం ఇచ్చిన ఎకరం భూమికి పట్టా పాస్ పుస్తకం జారీ చేసి రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ మధిరకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైరా మండలం బ్రాహ్మణపల్లికి చెందిన ఎం. రాధ తమకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని బేస్మెంట్ వరకు నిర్మించుకున్నామని గ్రామంలో ఉన్న మిగతా లబ్ధిదారులకు డబ్బులు వచ్చాయని, 2 నెలలు గడిచిన తనకు బిల్లు డబ్బులు రాలేదని ఇందిరమ్మ మొదటి బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన భీమిరెడ్డి పుల్లారెడ్డి ఎన్టీఆర్ కాలువ మధ్యలో సంచార జాతులకు చెందిన వారు సొంత స్థలాల్లో డేరాలు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారికి అవసరమైన డ్రైనేజీ, విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పంచాయతీ రాజ్ ఏఈకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సత్తుపల్లి మండలానికి చెందిన నాగమణి తనకు ఒంటరి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని ఓడించడానికి కలిసి వచ్చే పార్టీలతో పొత్తు



**కొత్తగూడెం టౌన్, మహా:** బిజెపికి వ్యతిరేకంగా కలిసివచ్చే వామపక్ష ప్రజాతంత్ర లౌకిక పార్టీలతో స్థానిక ఎన్నికల అవగాహన కుదుర్చుకుంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు వెల్లడించారు. సోమవారం స్థానిక మంచి కంటి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ కొంత గందరగోళంగా ఉందని అయినప్పటికీ ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ ఆధారంగా ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ కూడా గందరగోళానికి దారితీసిందని ఆరోపించారు. ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలకు ఒకే షెడ్యూల్ ఇవ్వడం వలన గందరగోళం నెలకొనే పరిస్థితి ఉందని దీనిపై పునరాలోచించి ఒక ఎన్నిక పూర్తయిన తర్వాత మరొక ఎన్నికకు వెళ్లాలని ఆయన సూచించారు. బీసీ రిజర్వేషన్ అంశం కోర్టులో ఉన్నప్పటికీ తీర్పు వెల్లడైన సందర్భంలో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తే ఎన్నికలకు తమ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. బీజేపీనీ ఓడించడానికి కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని స్థానిక ఎన్నికల్లో ముందుకు వెళ్తామని అన్నారు. బీజేపీతో అధికార భాగస్వామిగా ఉన్న ఏ పార్టీతో కూడా పొత్తు ఉండదని స్పష్టం చేశారు. భద్రాద్రి జిల్లాలో తాము 120 సర్పంచ్, 80 ఎంపీటీసీ, 8 ఎంపీపీ, 6 జడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేయాలని అనుకుంటున్నామని ఈ ప్రతిపాదనకు ఒప్పుకునే పార్టీతో కలిసి పోటీ చేస్తామని లేకుంటే తమకు బలం ఉన్న స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని ఆయన తెలిపారు. పొత్తు ఉన్న లేకున్న సిపిఎం బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేస్తుందని, పార్టీ విధానం ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎన్నికలు సాధనంగా ఉపయోగించుకోనున్నట్లు తెలియజేశారు. గతంలో సిపిఎం గెలిచిన స్థానిక సంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దామని ఆదర్శ గ్రామపంచాయతీల అవార్డులు కూడా పొందామని తెలియజేశారు. సిపిఎం అభ్యర్థులు గెలిచిన చోట సుపరిపాలన గ్రామాభివృద్ధి లక్ష్యంగా పరిపాలన ఉంటుందని అది సిపిఎం గెలిచిన చోట నిరూపించామని ఆయన తెలియజేశారు. ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధికి అంకితమై పని చేస్తున్న సిపిఎంకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కే.బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సిపిఎంను గెలిపించండి



**బూర్గంపహాడ్ మహా:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలలో పోటీ చేస్తు న్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపి ఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు ఎంబి నర్సా రెడ్డి అన్నారు. సోమవారం సారపాకలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో 17 ఎంపీటీసీలు,ఒక జడ్పిటిసి స్థానానికి సిపి ఎం అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు మండల కమిటీ నిర్ణయించింది. ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల కో సం రైతుల కోసం కార్మికుల పట్ల జాతీయ గ్రా మీణ ఉపాధి హామీ హక్కుల కోసం పోరాడు తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ఆ యన అన్నారు. నిరంతరం సిపిఎం ప్రజల తర ఫున పోరాడుతుందని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజా సమస్యలను తెలుసుకుని స ర్వేలు నిర్వహిస్తూ సమస్యను పరిష్కారం అ య్యే విధంగా సిపిఎం పోరాడుతుందని ఆయ న పేర్కొన్నారు. కార్మికుల పట్ల రైతాంగం పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పైన నిత్యం ప్రజల తరఫున పోరాడుతున్నామని ఆయన అన్నారు. అంతేకాకుండా మండలంలో పోడు భూముల సమస్య పైన గిరిజనల పక్షాన సిపిఎం నిలబడిందని ఆయన అన్నారు. ఫారె స్ట్ అధికారులు పత్తి చేలు పంటను నష్టపెడు తున్న తరుణంలో సిపిఎం అండగా వుండి, వారి తరఫున పెద్ద ఎత్తున పోరాటాలు ఉద్య మాలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాండ వుల రామనాథం, పాపినేని సరోజన, అబిదా, భయ్యా రాము,గుంటక కృష్ణ,రాయల వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలి

**ముదిగొండ మహా:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికలపై మండల పరిధిలో వెంకటాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు.ఈసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికల ముందు అమలు గాని, హామీలను ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చినంక కాంగ్రెస్ ప్రభుత్వము హామీలను తుంగలో తొక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్నారు. స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం సిద్ధంగా ఉండాలన్నారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈసమావేశం లో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్,మాజీ ఎంపీపీ సామినేని ప్రసాద్,నాయకులు పోట్ల ప్రసాద్,బంక మల్లయ్య,నారపొగు కిరణ్, మాలోజి గోవింద్,పచ్చా సీతారామయ్య, చెరుకుపల్లి బిక్షం,ఎస్కే ఖాజా, కోటి అనంత రాములు,పాము సిల్వరాజు,ఒబినబోయిన అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఈ కేవైసీ తప్పనిసరి



**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో జాబ్ కార్డ్ ల పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులు తప్పనిసరిగా ఈకేవైసీ అప్డేట్ చేయించుకోవాలని మండల అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కొరకు తమ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ లను సంప్రదించాలని సూచించారు. ఈ కేవైసీ అప్డేట్ చేయించుకోని కూలీలు ఇకపై ఉపాధి హామీ పథకం కింద పనులకు హాజరు కావడం లేదా పనులు పొందడం సాధ్యం కాదని తెలిపారు. అదేవిధంగా అట్టి కూలీలకు పథకం ద్వారా వ్యక్తిగత పనులను మంజూరి కావని తెలిపారు. కావున మండలంలోని ఉపాధి హామీ జాబు కార్డుదారులంతా సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌లను వెంటనే సంప్రదించి మంగళవారం సాయంత్రం లోగా ఈ కేవైసీ అప్‌డేషన్ పూర్తి చేయించుకోవాలని, చనిపోయిన వ్యక్తుల పేర్లు, పెళ్లయి అత్తగారింటికి వెళ్లిన మహిళల వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్‌కు తెలియజేసి జాబ్ కార్డు నుండి తొలగించుకోవాలని ప్రకటనలో తెలిపారు.

# గుండెపోటుతో ఏసిపి విష్ణుమూర్తి మృతి

## స్వగ్రామంలో విషాద ఛాయలు... ప్రముఖుల సంతాపం





**జూలూరుపాడు, అక్టోబర్ 06, (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల కేంద్రానికి చెందిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) సబ్బతి విష్ణుమూర్తి ఆదివారం రాత్రి హైదరాబాదులోని తన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. 1991 బ్యాచ్ పోలీస్ శాఖలో ఎస్సైగా తన కెరీర్ ను ప్రారంభించిన విష్ణుమూర్తి ఖమ్మం, కొత్తగూడెం, కరీంనగర్, ఆదిలాబాద్, హైదరాబాద్ ప్రాంతాలలో అంచలంచలుగా పదోన్నతలు పొందుతూ విధులు నిర్వహించారు. ఆయన పనిచేసిన ప్రతి చోట నేరాలను అరికట్టడంలో, శాంతి భద్రతలను కాపాడడంలో ముక్కు సూటిగా వ్యవహరించేవారు. రౌడీయిజం పెట్రేగిపోతున్న సమయంలో కొత్తగూడెం పట్టణంలో రౌడీయిజాన్ని అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించేవారని నేటికీ విష్ణుమూర్తికి పేరుఉంది. అనంతరం సీఐగా, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీఎస్పీగా పదోన్నతి పొందారు. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడిగా ఆయన వ్యవహరిస్తున్నారు. ఏసిపి విష్ణుమూర్తి మరణ వార్త తెలుసుకున్న వెంగన్నపాలెం, జూలూరుపాడు గ్రామాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. హైదరాబాదులో విష్ణుమూర్తి భౌతిక దేహాన్ని మల్టీ జోన్ ఐజి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పోలీస్ ఉన్నతాధికారులు సందర్శించి పూలమాల లేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు. ఏసిపి విష్ణుమూర్తి అంత్యక్రియలు స్వగ్రామం జూలూరుపాడులో మంగళవారం జరగనున్నట్లు విష్ణుమూర్తి సోదరుడు మనం పత్రిక భద్రాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సబ్బతి శివమూర్తి తెలిపారు.

# సమస్యలపై స్పందించిన కమిషనర్



**ఖమ్మం అర్బన్,మహా:** గర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వయంగా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఒక్క అర్జీదారుతో మాట్లాడి వారు ఏ డివిజన్ నుండి వచ్చారో, ఏ సమస్యపై ఫిర్యాదు చేశారో తెలుసుకుని వెంటనే సంబంధిత శాఖాధికారులకు అప్పగించారు.ఈ సందర్భంగా కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ"ప్రతి దరఖాస్తును నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిశీలించాలి. ముఖ్యంగా రెవెన్యూ, శానిటేషన్, ఇంజనీరింగ్, జనన–మరణ ధృవపత్రాలు, పెన్షన్ వంటి విభాగాలకు చెందిన ఫిర్యాదులు ఆలస్యం చేయకుండా అదే రోజున పరిష్కరించాలి" అని ఆదేశించారు. ఈరోజు వచ్చిన ఫిర్యాదులను ఫీల్డ్‌లోకి వెళ్లి పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. బుర్హాన్‌పురం ప్రాంతానికి చెందిన రామగిరి రాములు ఇంటి పన్ను విభజనపై ఇచ్చిన దరఖాస్తును వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

# స్వీపింగ్ మెషిన్‌ల పనితీరుపై డిప్యూటీ కమిషనర్ పరిశీలన



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగర పరిశుభ్రత కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా చేయాలనే ఉద్దేశ్యంతో నగర పాలక సంస్థ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సోమవారం స్వీపింగ్ మెషిన్‌ల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. నగరంలోని ప్రధాన రహదారులపై మెషిన్‌లు నిర్ణయించిన మార్గాల్లో సక్రమంగా నడుస్తున్నాయా, శుభ్రత పనులు ఎంతమేరకు జరుగుతున్నాయో సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ నగర పరిశుభ్రత పౌరుల ఆరోగ్యానికి అత్యంత కీలకం అని గుర్తుచేశారు. స్వీపింగ్ మెషిన్‌లు ప్రతి రోజూ సమయానికి, నిర్ణయించిన మార్గం ప్రకారం పనిచేయాలని సూచించారు. రోడ్ల వెంట ధూళి, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోకుండా చూసుకోవాలని, ప్రతి ప్రాంతంలో శుభ్రత ప్రమాణాలు మెరుగు పడేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సమృద్ధిగా ఇసుక లభ్యత



**ఖమ్మం, మహా:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సమృద్ధిగా ఇసుక అవసరమైన స్థాయిలో లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరెట్ లోని తన చాంబర్ లో సోమవారం మధిర నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల్లో ఇసుక లభ్యతపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక సరఫరాకు సంబంధించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరుల నుండి ఇసుక లభ్యత సమస్యకు పరిష్కారం చూపాలని కలెక్టర్ తెలిపారు.

# భావితరాలకు నాణ్యమైన విద్య



**ఖమ్మం ,మహా:** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఐకాన్ గా నిలువాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని తన చాంబర్ నందు జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనుల పై సోమవారం టిజిఇడబ్ల్యూఐడిసి సిఇ షఫీమియా తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. భవనాల నిర్మాణ పురోగతి పనుల నమూనా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యంగ్ ఇండియా స్కూల్ సముదాయానికి చేరుకునే అప్రోచ్ రోడ్ల పనులు, తాగునీటి వసతి, పార్కింగ్, విద్యుదీకరణ, సబ్ స్టేషన్ ఏర్పాటు, టాయిలెట్లు, క్రీడా ప్రాంగణం, పైపులైన్, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులు, అంతర్గత రోడ్లు, వసతి గృహాలు, 3000 మంది విద్యార్థులు, స్టాఫ్ కు సరిపడ వసతుల కల్పనకు నాణ్యతతో యుద్ధప్రతిపాదన పనులు కొనసాగిస్తూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు.

## అభ్యర్థులు నిబంధనలను పాటించాలి



**కొత్తగూడెం టౌన్, మహా:** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోటీ చేసే అభ్యర్థులు నిబంధనలు పాటించాలని జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల ఖర్చు పరిమితులు వ్యయ పర్యవేక్షణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ అభ్యర్థులు ఎన్నికల ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన ప్రకారం జెడ్పిటిసి అభ్యర్థులు రూ.4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థులు రూ.1.50 లక్షలు వరకు, సర్పంచ్ అభ్యర్థులు గ్రామపంచాయతీ జనాభా ఆధారంగా రూ.2.50 లక్షలు లేదా రూ.1.50 లక్షల వరకు వ్యయం చేయవచ్చని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.2.50 లక్షలు, వార్డు అభ్యర్థికి రూ.50,000 వ్యయ పరిమితి, 5 వేల జనాభా కంటే తక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.1.50 లక్షలు, వార్డు అభ్యర్థికి రూ.30,000 వ్యయ పరిమితి ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లక్ష్మణ్ అగర్వాల్, భారతీయ రాష్ట్ర సమితి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ(ఎం) సత్యనారాయణ, సిపిఐ(ఎం సి) గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సాత్వికను అభినందించిన కార్పొరేషన్ కమిషనర్ సుజాత



**కొత్తగూడెం టౌన్, మహా:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ ఇ.సంతోష్ కుమార్తె సాత్విక ప్రభుత్వ ఆశ్రమ కళాశాలలో చదువుతూ గత మార్చిలో బైపిసి ప్రథమ సంవత్సరంలో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించింది. స్టేట్ ర్యాంక్ సాధించిన సాత్వికను సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ కమిషనర్ కె.సుజాత శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం కమిషనర్ సుజాత మాట్లాడుతూ సాత్విక శ్రద్ధగా చదివి వైద్య రంగంలో రాణించాలని నీట్ కోసం ప్రత్యేక శిక్షణకు అయ్యే ఖర్చును తనే భరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్ బాబు, సానిటరీ ఇన్స్పెక్టర్ అహ్మద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వీరభద్ర చారి, చావా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ సిద్ధం కావాలి

**సత్తుపల్లి,మహా:** స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యా.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని, అబద్ధపు 6 ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసగించి అధికారం చేజిక్కించుకున్నారని సండ్ర అన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన వంద పడకల ఆసుపత్రులు ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్నప్పటికీ వాటిని పక్కన పెట్టి పాత భవనాలలో వైద్యం నిర్వహించడం ఏమిటని సండ్రా ప్రశ్నించారు.తెలంగాణ ఆడపడుచులకు వారి పండగల సమయంలో బతుకమ్మ చీరలు,క్రిస్మస్ బహుమతులు,రంజాన్ తోఫాలు అందించామని కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటి ఊసే లేదని ఎద్దేవా చేశారు. రైతులకు ఎరువులు,పల్లెల్లో పారిశుధ్యం,పెన్షన్ల పెంపు వంటి కార్యక్రమాలు కాంగ్రెస్ పూర్తిగా విస్మరించిందని ప్రభుత్వాన్ని సండ్ర దూయపట్టారు.ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని స్థానిక ఎన్నికలలో పోటీ చేసి ప్రజల అభీష్టాన్ని గెలిపించాలని బి.ఆర్.ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



# ఐక్యతే బలం గెలుపే లక్ష్యం

## స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

### ఎమ్మెల్యే పాయం, పొదెం వీరయ్య, తుళ్లూరు బ్రహ్మయ్యల పిలుపు



**మణుగూరు, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలంటే విభేదాలను పక్కన పెట్టి ఐక్యంగా కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు. మణుగూరులో జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పొదెం వీరయ్య, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్యలు మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడిన వారికే గౌరవం, పార్టీ కోసం పనిచేసిన వారికే హెూదాలు లభిస్తాయని నేతలు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

#### కష్టపడిన వారికే హెూదాలు: వీరయ్య

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పొదెం వీరయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికే పదవులు, గౌరవం దక్కుతాయన్నారు. పార్టీ కోసం పనిచేసినవారినే బాధ్యతల్లోకి తీసుకువచ్చే ప్రతిపాదన ఉందని, ప్రతి ఒక్కరు పార్టీ గెలుపుకు, బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. పార్టీలో ముఖ్యంగా యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని, వారి భాగస్వామ్యంతోనే పార్టీ బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌ను ఓడించి దొంగ ఓట్లతో పాలిస్తున్న ప్రభుత్వాల నిజాన్ని రాహుల్ గాంధీ వెలికితీశారని, అలాంటి నాయకుడి వెంటే నడుస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని వీరయ్య పిలుపునిచ్చారు.

#### బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నది కేంద్రమే: తుళ్లూరు బ్రహ్మయ్య

బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో తీసుకువచ్చిందని డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య అన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకునేందుకు కేంద్రం ప్రయత్నించిందని, అయినా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే సంకల్పంతో ఎన్నికలకు ముందుకెళ్తోందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన డిక్లరేషన్లలో బీసీలకు హామీ ప్రధానమని ఆయన గుర్తుచేశారు.ఎన్నికలు ఆలస్యమైనా బీసీలకు న్యాయం చేసే దిశగా ముందుకెళ్లడం తప్ప ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి మరే ఉద్దేశం లేదని ఈ సందర్భంగా బ్రహ్మయ్య స్పష్టం చేశారు.

#### విభేదాలు ఉంటే పరిష్కరించుకుందాం: ఎమ్మెల్యే పాయం

పినపాక నియోజకవర్గం అంటే కాంగ్రెస్ గడ్డ అని, మనందరం కాంగ్రెస్ కుటుంబ సభ్యులమేనని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలో ఎవరి మధ్యనైనా విభేదాలు ఉంటే కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుందామన్నారు. మనమందరం ఐక్యంగా కృషి చేస్తే స్థానిక సంస్థలన్నీ మనవే అవుతాయని అన్నారు. గత ఎన్నికల పరిస్థితులు వేరని, ప్రస్తుతం సమీకరణాలు మారాయని, ప్రభుత్వం మారిన నేపథ్యంలో కాంగ్రెస్ పునరుద్ధరణ దిశగా కదలాలన్నారు. గ్రామస్థాయిలో కష్టపడితేనే కాంగ్రెస్ పార్టీకి గౌరవం వస్తుందన్నారు. కార్యకర్తలే కాంగ్రెస్ బలమని ఈ సందర్భంగా పాయం స్పష్టం చేశారు. పలు పంచాయతీల్లో ఏకగ్రీవానికి అవకాశం ఉందని, పార్టీ శ్రేణులు ఆ దిశగా కృషి చేయాలని సూచించారు.

#### ఏకగ్రీవాల దిశగా కదలాలి


పార్టీ శ్రేణులు గ్రామ స్థాయిలో ఐక్యంగా కదిలి జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ సభ్యుల స్థానాలను కైవసం చేసుకోవాలని నేతలు పిలుపునిచ్చారు. పినపాక నియోజకవర్గం లోని పలు పంచాయతీలు ఏకగ్రీవానికి అవకాశం ఉందని కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా ముందు కదిలి ఏకగ్రీవాలకు కృషి చేయాలన్నారు. అనంతరం వేదికపై జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఆశావహుల నుండి జిల్లా అధ్యక్షులు వీరయ్య, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లులు దరఖాస్తులను స్వీకరించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మాజీ జెడ్పీ చైర్మన్ చందా లింగయ్య, టిపిసిసి సభ్యుడు చందా సంతోష్, కాంగ్రెస్ నాయకులు గోడిశాల రామనాథం, పీరినాకి నవీన్ సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, ఓరుగంటి బిక్షమయ్య, ముత్తినేని వాసు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, పట్టా విజయ్ గాంధీ, శివ సైదులు, కాటబోయిన నాగేశ్వరరావు, కెవి రావు, కూరపాటి సౌజన్య లతోపాటు నియోజకవర్గంలోనే ఆయా మండలాల మధ్య నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ఆధునికరణ పనులు జాప్యం

## ప్లాట్ఫారంపై మట్టి కుప్పలు ప్రయాణికులకు అసౌకర్యం

### విశ్రాంతి గదుల నిర్మాణ పనులు నత్తనడక.. తప్పని తిప్పలతో సహాయకులు





**భద్రాద్రి బ్యూరో, మహా:** కొత్తగూడెం(భద్రాచలం రోడ్)రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న ఆధునికరణ పనులు జాప్యం జరుగుతున్నట్లుగా కనబడుతుంది. గత కొన్ని నెలలుగా అభివృద్ధి పనులు నత్త నడకన కొనసాగుతున్నడంవల్ల ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతుంది. అమృత్ భారత్ స్కీంలో భాగంగా సుమారుగా రూ. 25.41కోట్లతో రైల్వే స్టేషన్లో చేపడుతున్న వివిధ రకాల పనులు సరైన పద్ధతిలో ముందుకు సాగడం లేదని కొంతమంది ప్రయాణికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికుల పాట్లు తప్పడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్లాట్ ఫాంతో పాటు వెయిటింగ్ హాల్, ఎస్కలేటర్, లిఫ్ట్ లాంటి పనులు ఆగుతూ సాగుతున్నాయి. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలంతో పాటు పాల్వంచ, కొత్తగూడెం, మణుగూరు లాంటి పారిశ్రామిక ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. ఆధునికీకరణ పనుల్లో తీవ్ర జాప్యంతో ప్రయాణికులు స్టేషన్ ఆవరణలోనే పడిగాపులు పడాల్సి వస్తోంది. ప్రస్తుతం వానలు కురుస్తుడడంతో వారి ఇబ్బందులు రెట్టింపు అయ్యాయి. ఇటీవల కాలంలో భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ ను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఆకస్మికంగా సందర్శించి పనుల్లో జాప్యంపై సీరియస్ కూడా కావడం జరిగింది.

రైల్వే స్టేషన్ పనులు నెలల తరబడి కొనసాగుతుండడంతో ఇబ్బందిగా ఉంది. వర్షం వచ్చినప్పుడు మరింత ఇబ్బందికి గురికావాల్సి వస్తుందని ఈ విషయాన్ని రైల్వే అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా చూడాలని ప్రజలు సహాయకులు కోరుతున్నారు. భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ ఆధునికరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి.ఆర్. యు. సి. సి. మెంబర్ వై.శ్రీనివాసరెడ్డి రైల్వే అధికారులను కోరారు. పనులను త్వరగా పూర్తి చేసి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. విలేకరులకు సీనియర్ సిటిజన్స్ కు రైల్వేస్ లో ఉచిత ప్రయాణ పాసులు కల్పించాలని తెలిపారు. కాకతీయ ఎక్స్ప్రెస్ ట్రైన్ గతంలో మణుగూరు వరకు నడిపారని దానిని ప్రస్తుతం కొత్తగూడెం వరకు మాత్రమే నడుపుతున్నారని తిరిగి మణుగూరు వరకు పెంచి నడపాలని కోరారు. మూడో నెంబర్ ప్లాట్ ఫామ్ నిర్మించాలని చెప్పారు. కొత్తగూడెం కేంద్రం నుండి అటు కొవ్వూరు రైల్వే లైను ఇటు భద్రాచలం మీదగా ఛత్తీస్ గడ్ కీరండోల్ వరకు రైల్వే లైన్స్ పూర్తి చేయడం ద్వారా కొత్తగూడెం కేంద్రంగా రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని తద్వారా కొత్తగూడెం ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి నిర్మాణ పనులు నత్త నడకగా నడుస్తున్నాయని వీటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# ప్రమాదవశాత్తు వాగులో పడి మృత్యువాత



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం జేత్య తండా గ్రామానికి చెందిన లకావత్ మంగీలాల్ జ్యోతి దంపతుల 13 సంవత్సరాల కుమార్తె లకావత్ వర్షిత (చిట్టి)తెల్ల వాగు చెరువు లో పడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది దసరా సెలవులు కావడంతో సొంత గ్రామానికి వచ్చి మళ్లీ వెళ్లాల్సి ఉండగా ఈ దుర్ఘటన జరిగింది తల్లి ఆశ కార్యకర్త తండ్రి ఆటో డ్రైవర్ జీవనం కొనసాగిస్తున్నారు కుమార్తె మృతి చెందడంతో కుటుంబంలో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

# మండల అధ్యక్షతన ఎన్నికల సమావేశం



**తల్లాడ,మహా:** తల్లాడ మండలంలో కేతినేని థియేటర్ ఆవరణలో మండల నాయకులతో సమావేశం అయ్యారు. స్థానిక ఎన్నికలకు టిడిపి నాయకత్వం సంసిద్ధం కావాలని, అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై అవగాహన తెలుపుతూ ప్రచారం నిర్వహించాలని గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ నుండి తల్లాడ జెడ్పిటిసి ఎస్సి కావటంతో బిల్లుపాడు గ్రామం నుండి నారపోగు రాణి కి అవకాశం ఇవ్వాలని తెలుగు తమ్ముళ్లు తెలుగింటి ఆడపడుచులు కోరుతున్నాను కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు, టిడిపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు, దుగ్గినేని వెంకటేశ్వర్లు, నున్న రామారావు, నారపోగు. ప్రసాద్,గొడ్ల. వెంకట రత్నం,పట్టణ అధ్యక్షుడు మొక్క కృష్ణార్జున్,టెంట్ హౌస్ సురేష్ బాబు, మండల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయిభార్గవ్‌కు సన్మానం



**తల్లాడ,మహా:** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో డిప్యూటీ తహశీల్దార్ ఉద్యోగం సాధించిన తల్లాడ మండలంలోని కలకోడిమ గ్రామానికి చెందిన వడ్డే రమేష్ బాబు, రజిని దంపతుల కుమారుడు సాయి భార్గవ్ ను తల్లాడ మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల, బీఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు సన్మానించారు. సోమవారం ఆ గ్రామంలో ఆయనను శాలువాలతో సన్మానించి సత్కరించారు. వడ్డే భార్గవ్ సామాన్య రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి. చిన్ననాటి నుండి చదువులో రాణిస్తూ గురుకులాలో విద్యాభ్యాసం చేశారు. గతంలో గ్రూప్ 4 ఉద్యోగం రాసి జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరలా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదివి గ్రూప్-2 రాయడంతో డిప్యూటీ తహశీల్దార్ గా ఉద్యోగం సాధించారు. తమ గ్రామానికి చెందిన యువకుడికి ఉద్యోగం రావడం పట్ల ప్రమీల దంపతులు అభినందనలు తెలిపారు. విదేశాల్లో చదవాలనే తల్లిదండ్రుల కోరిక ఉన్నప్పటికీ ఆ యువకుడు మాత్రం స్వదేశంలోనే ఉద్యోగం సాధించి సేవ చేయాలనే తలంపు ఉండటంతో ఇక్కడే చదివి ఉద్యోగం సాధించినట్లు సాయి భార్గవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామస్తులు తాళ్లూరి నాగభూషణం, తాళ్లూరి చిన్నా, ఆదూరి మారతమ్మ, కృష్ణ, గోళ్ల ఐతమ్ రాజు తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల సన్నాహక సమావేశం

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తేజావత్ శంభు నాయక్ అధ్యక్షతన జెడ్పిటిసి ఎంపిటిసి సన్నహాకా నిర్వహించారు ఈ సమావేశానికి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య శ్రీను నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థలలో అత్యధిక స్థానాలు బిజెపి పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భూక్య రవి రాథోడ్, మండల ప్రధాన కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, గుగులోత్ నాగేందర్ నాయక్, సీనియర్ నాయకులు చిక్కా వెంకటేశ్వర్లు నెల్లూరి సత్యం ధరావత్ ద్రావత్ సింగ్ నియోజవర్గ నాయకులు బోడ పున్య నాయక్, జిల్లా నాయకులు రాములు నాయక్, బోడ గంగ. మండల నాయకులు ఈర్ల అప్పారావు, నవీన్ కుమార్,అన్వేష్ పాల్గొన్నారు

# గెలిపిస్తే ప్రజల సేవకుడిగా పని చేస్తా



**తల్లాడ,మహా :** చిన్నతనంలోనే విలేకరి నుంచి అంచెలంచెలుగా ఎదిగిన మెహరాజ్ తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు సేవ చేస్తానని సర్పంచ్ అభ్యర్థి షేక్ మహారాజ్ రోబో అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తల్లాడ గ్రామపంచాయతీలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ముస్లిం సోదరులకు పేర్ల సావడి నిర్మాణం, స్మశాన వాటిక, స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. అదేవిధంగా దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ వేడుకల్లో అందరి నాయకులతో కలిసి ఉత్సవాలకు హాజరై నడిపించినట్లు తెలిపారు. క్రైస్తవుల పర్వదినమైన క్రిస్టమస్ సందర్భంగా క్రైస్తవులందరికీ తన వంతు సహాయ సహకారాలు అందించినట్లు వివరించారు. ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రోబో కోరారు.

మహా పత్రిక
ANN తెలుగు

# కోటమైసమ్మ జాతర హుండి లెక్కింపు



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండల ఉసిరికాయలపల్లి శ్రీకోటమైసమ్మ తల్లి ఆలయం ప్రాంగణంలో దసరా సందర్భంగా 5 రోజుల పాటు జరిగిన జాతర సోమవారం తో ముగిసింది. జాతర హుండీ, ఇతర ఆదాయాలను అధికారులు సోమవారం లెక్కించారు. ఈ ఏడాది జాతర అన్ని ఆదాయాలు కల్పుకోని రూ.29.10 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాబి రామారావు, ఆలయ ఈవో వేణుగోపాలచార్యులు తెలిపారు. ఖమ్మం దేవాదాయ ఇన్‌స్పెక్టర్ ఈ.వెంకటేశ్వర్లు సమక్షంలో హుండీల లెక్కింపును చేపట్టారు. గత ఏడాది కంటే కేవలం రూ.1.92 లక్షల ఆదాయం పెరిగింది. జాతరలో దుకాణాల వేలం హక్కుల ద్వారా రూ.9.65 లక్షలు, హుండి ఆదాయం రూ. 7.42 లక్షలు, పూజా టిక్కెట్ల మ్మకాల ద్వారా రూ. 4.95 లక్షలు, షాపులకు స్థల కిరాయిల ద్వారా రూ. 5.41 లక్షలు అమ్మవారి చీరల వేలం ద్వారా రూ. 80 వేలు, వాహన పూజ లైసెన్స్ ద్వారా రూ. రూ.84 వేలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. జాతరలో పూజల నిర్వాహణ ద్వారా వచ్చే ఆదాయం గత ఏడాదితో పోల్చితే రూ.56 వేలు తగ్గగా, వేలం, హుండి, షాపుల కిరాయిల ద్వారా ఆదాయం గణనీయంగా పెరిగింది. జాతర విజయవంతానికి కృషి చేసిన పోలీసు శాఖ, దేవాదాయశాఖ సిబ్బంది, వైద్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉసిరికాయలపల్లి గ్రామస్తులు, వాలంటీర్లకు, మీడియాకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు చాగంటి వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# వేదపండితుని కుటుంబానికి వితరణ



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం మాణిక్యారంకు చెందిన ప్రముఖ వేద పండితులు పంతంగి మాధవశర్మ ఇటివల మృతి చెందారు. ఆయన కుటుంబానికి మాణిక్యారంకు చెందిన తుళ్లూరి పురుషోత్తం, వీరభద్రం, భారతిరాణి లు 75 కేజీల బియ్యంతో పాటు ఇతర నిత్యావసర వస్తువులను సోమవారం మాధవశర్మ కుమారుడు రాఘవశర్మ కు అందజేశారు. ఈసందర్భంగా దివంగత మాధవశర్మ ఈ ప్రాంతంలో చేసిన సేవలను గ్రామస్తులు కొనియాడారు. వేదాలు తెలిసిన వ్యక్తిగా ఎలాంటి గర్వం లేకుండా అందరిని ఆదరించే మాధవశర్మ వృద్ధాప్య రుగ్మతలతో కొంత కాలంగా బాధపడుతూ మృతి చెందారు.

# ఎమ్మెల్యే, ఎంపీలను గెలిపించింది మీరే..!



**మణుగూరు, మహా:** ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలిపించింది మీరు.. ఇప్పుడు ప్రజాప్రతినిధులుగా ఎదగాల్సిన సమయం మీది.. అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య పిలుపునిచ్చారు. పినపాక నియోజకవర్గ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోమవారం మణుగూరు పట్టణంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో స్థానికంగా చర్చించుకుని గెలిచే అవకాశమున్న అభ్యర్థులను పార్టీ శ్రేణులే గుర్తించి ముందుకు తేవాలని సూచించారు. విభేదాలకు తావు లేకుండా సమన్వయం పరుచుకొని, పార్టీ శక్తిని చాటేలా ప్రతి గ్రామంలో ఉత్సాహంగా కదలాలన్నారు. నియోజకవర్గంలో మొత్తం 7 జెడ్పీటీసీ, 7 ఎంపీపీ, 70 మేర ఎంపీటీసీ, 118 సర్పంచ్, అలాగే వేయికి పైగా వార్డు సభ్యుల పదవులు ఉన్నాయని గుర్తుచేశారు. ఈ పదవులన్నీ పార్టీ శ్రేణులు ప్రజల మద్దతుతో గెలుచుకుని కాంగ్రెస్ బలాన్ని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఇది మీ సమయం.. మీ త్యాగం, కష్టం ఇప్పుడు ఫలించాల్సిన దశ ఇదేనన్నారు. ఎటువంటి విభేదాలు లేకుండా ఐక్యతతో ముందుకు సాగాలని, ప్రజాప్రతినిధులుగా ఎదగాలని ఈ సందర్భంగా తుళ్లూరు బ్రహ్మయ్య ఆకాంక్షించారు.

# తాగిన మైకంలో కుటుంబంపై దాడి

**చింతకాని, మహా:** తాగిన మైకంలో దైవ దర్శనానికి వెళ్లి వస్తున్న కుటుంబం పై దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు చింతకాని ఎస్ఐ వీరేందర్ తెలియజేశారు. ఈ సందర్భంగా వివరాలను తెలియజేస్తూ కోయచెలక గ్రామానికి చెందిన పసుపులేటి కవిత వారి కుటుంబ సభ్యులు ఆదివారం పెనుగంచిపోలు దైవదర్శనానికి వెళ్లి దర్శనం చేసుకొని తిరిగి సాయంత్రం బయలుదేరి వస్తుండగా పాతర్లపాడు గ్రామానికి చెందిన దిలీప్ మరియు శ్యామ్ ఇంకా కొంతమంది వ్యక్తులు కలిసి తాగిన మైకంలో వారి కారు వెంట వస్తూ నాగులవంచ దగ్గరికి రాగానే వారిని ఆపి తాగిన మైకంలో వారిని బూతులు తిట్టుకుంటూ మహిళలపై దౌర్జన్యం చేసినందుకు గాను పై వ్యక్తుల పైన కేసు నమోదు చేశారు.

# కమలదళం ఇదే

## బీజేపీ ఖమ్మం టీంను ప్రకటించిన నెల్లూరి కోటేశ్వరరావు

- యువతకు పెద్ద పీట - సమతుల్య ప్రాతినిధ్యం
- పార్టీ విస్తరణ, బలోపేతం లక్ష్యంగా 20 మంది జట్టు
- స్థానిక ఎన్నికల దిశగా బలమైన బృందం సిద్ధం

**ఖమ్మం, మహా:** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ బలోపేతం, విస్తరణ లక్ష్యంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ప్రకటించారు. మొత్తం 20 మంది సభ్యులతో కూడిన ఈ బృందంలో యువతకు ప్రాధాన్యం ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసే క్రమంలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం, యువ నాయకత్వానికి ప్రాధాన్యం, అనుభవజ్ఞులకు బాధ్యతలు ఇచ్చేలా సమతుల్యత పాటించారు. ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఆరుగురు ఉపాధ్యక్షులు, ఆరుగురు కార్యదర్శులు, అలాగే ఐటీ, సోషల్ మీడియా, మీడియా కన్వీనర్, కార్యాలయ కార్యదర్శి, కోశాధికారి వంటి బాధ్యతలతో సమగ్రమైన బృందం ప్రకటించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ "పార్టీ అభివృద్ధి, ప్రజా సేవే మా ప్రధాన ధ్యేయం. ప్రతి కార్యకర్త, నాయకులు ప్రజల్లోకి వెళ్లి బీజేపీ సిద్ధాంతాలను విస్తరించాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలం మరింత పెరిగేలా అందరం కలసి కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు.

## భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం

1. జిల్లా ఉపాధ్యక్షుడు - వీరవెల్లి రాజేష్
2. జిల్లా ఉపాధ్యక్షుడు - సుదర్శన్ మిశ్రా
3. జిల్లా ఉపాధ్యక్షుడు - బానోత్ రవి రాథోడ్
4. జిల్లా ఉపాధ్యక్షుడు - నకిరకంటి వీరభద్రం
5. జిల్లా ఉపాధ్యక్షుడు - బట్టు వీరంరాజు
6. జిల్లా ఉపాధ్యక్షుడు - బందారు నరేష్
7. జిల్లా ప్రధాన కార్యదర్శి - గుత్తా వెంకటేశ్వర్లు
8. జిల్లా ప్రధాన కార్యదర్శి - నల్లగట్టు ప్రవీణ్ కుమార్
9. జిల్లా ప్రధాన కార్యదర్శి - నాయుడు రాఘవరావు
10. జిల్లా కార్యదర్శి - పమ్మి అనిత
11. జిల్లా కార్యదర్శి - కుంచం కృష్ణరావు
12. జిల్లా కార్యదర్శి - తమ్మెర రాజిని రెడ్డి
13. జిల్లా కార్యదర్శి -రామసెట్టి నాగేశ్వరరావు
14. జిల్లా కార్యదర్శి - తోండేపు సాయి దేశ్వరరావు
15. జిల్లా కార్యదర్శి - పల నాగ సురేందర్ రెడ్డి
16. కోశాధికారి - కోనతం లక్ష్మీనారాయణ
17.మీడియా కన్వీనర్ - నెల్లూరి బేనర్జీ
18. సోషల్ మీడియా ఇన్‌చార్జ్ - కంధుల శ్రీకృష్ణ
19. ఐటీ ఇన్‌చార్జ్ - బోయినపల్లి సురేష్
20. కార్యాలయ కార్యదర్శి - నక్కల రవి గౌడ్

నూతనంగా నియమితులైన సభ్యులందరికీ పార్టీ నేతలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పునాదులు గ్రామ స్థాయిలో మరింత బలపడేలా ఈ బృందం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేశ వ్యవసాయ రంగంపై ట్రంప్ పెత్తనం



**కూసుమంచి, మహా:** మన దేశ వ్యవసాయ రంగంపై అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ పెత్తనం వహిస్తున్నారని, దేశ ఆహార ఉత్పత్తులపై విదేశీ పెత్తనం చెలాయిస్తుంటే దేశ ప్రధాని మోడీ మాత్రం మౌనంగా ఉండి, రైతన్నకు నష్టపరిచే చట్టాలను తీసుకొస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ విమర్శించారు. మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ల పాలేరు డివిజన్ తెలంగాణ రైతు సంఘం డివిజన్ మహాసభ మంగళవారం ఉత్సాహంగా పూరిత వాతావరణం లో ప్రారంభమయ్యాయి. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన పోతినేని సుదర్శన్ మాట్లా డుతూ... మనదేశ వ్యవసాయ ఉత్పత్తులు, ఆహార ఉత్పత్తులపై అమెరికా, విదేశీ కంపెనీ లు పెత్తనం చేస్తున్నాయని విమర్శించారు. దేశ వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే పనిలో ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పండించే వరి, గోధుమ మొక్కజొన్న, పత్తి, మిర్చి, తదితరుల పంటలను ఆహార ఉత్పత్తులపై బౌళ జాతి కంపెనీల కన్ను పడిందని మన వ్యవసాయం గానే నాశనం చేసే పనులు కార్పొరేట్ శక్తులు ఉన్నాయని విమర్శించారు. మన దేశ ప్రజలకు సరిపడే (140 కోట్ల ప్రజలకు) ఆహార ఉత్పత్తులను అందించి , ప్రజల ఆహారం తీర్చే రైతన్నలను, వ్యవసాయ రంగాన్ని నష్టపరిచే పనిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని, అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులను (వరి, మొక్కజొన్న, గోధుమలు, రొయ్యలు, మాంసం, పాలు, తదితర ఉత్పత్తులు) దిగుమ తి చేసుకునే వస్తువుల పై సుంకలు తగ్గించి, మన దేశం నుండి ఎగుమతి చేసే వ్యవసాయ ఉత్పత్తులపై, వస్తువులకు సుంకాలను పెంచి, ఇలానే ఒప్పందలు చేసుకోవాలని అమెరికా మన దేశాన్ని ఒత్తిడి చేస్తుంటే, అమెరికా పెట్టినా షరతులకు ఒప్పుకొని రైతాంగాన్ని నష్టపరిచి, రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న మోడీ కనీసం రైతుల తరుపున మాట్లాడ కుండా ప్రధాని మోడీ మౌనం వహిస్తున్నారని విమర్శించారు.